# వేల మంది మహిళలకు శిక్షణ, ఉపాధి



రెండు పదులు నిండేసరికే ముగ్గురు పిల్లలకు తల్లైంది. పూట గడవడం కోసం ఇల్లిల్లూ తిరిగి దుస్తులు విక్రయించేది. చురుకైంది కావడంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీకి నిలబట్టారు. ఇంకేం విజేతగా నిలిచింది. ఊరికి సౌకర్యాలతోపాటు, తానూ ఆర్థిక సాధికారతను సాధించింది. వెదురు ఉత్తత్తుల తయారీలో దూసుకుపోతోంది. అంతేనా వేల మంది మహిళలకూ శిక్షననీ, ఉపాధినీ కల్పిస్తోన్న 'తేచీ అన్నా' గూర్చి తెలుసుకుందాం..

పేద కుటుంబంలో పుట్టడంతో ఎనిమిదో తరగతి వరకే తేచీ చదువుకోగలిగింది. 16వ ఏటనే తన కన్నా పదేళ్ల పెద్దైన వ్యక్తితో పెళ్లి చేసేశారు దాంతో అరుణాచల్‌ప్రదేశ్, పాపుంపరే జిల్లాలోని అత్తారింటికి వచ్చింది. వాళ్లదీ పేద కుటుంబమే. 21 ఏళ్లు వచ్చేసిరికి ముగ్గురు పిల్లలు. భర్త నిరుద్యోగి. ఇక తానే కష్టపడాలని ఇంటింటికీ తిరిగి వంటింటి వస్తువులు, ఫ్యాన్సీ నగలు వంటివీ అమ్మే పనిలో చేరింది. ఆ కొద్ది పాటి ఆదాయంతోనే కుటుంబాన్ని లాక్కొచ్చింది. ఆ ఊళ్లో ఎనిమిదో తరగతి వరకూ చదివింది. తనొక్కతే. దాంతో 2009లో పంచాయతీ ఎన్నికల్లో తనని నిలబెట్టారు. చురుకైంది, తెలివైంది కావడంతో తేలిగ్గానే గెలిచింది.

**ఉత్పత్తుల తయారీతో...** పంచాయతీ సభ్యురాలిగా ఎన్నికవ్వడం తన జీవితంలో పెద్ద మలుపు అంటుందీమె. 'ఊరి పెద్దలు, రాజకీయ ప్రముఖులను కలిసినప్పుడు ఎన్నో కొత్త విషయాలను తెలుసుకొనే దాన్ని. ఓసారి రాష్ట్ర గవర్నరు జెజె సింగ్ మా ఊరికి వచ్చారు. గవర్నరుతో నన్ను మాట్లాడ మన్నారు. మాటల్లో స్థానిక వెదురుతో రకరకాల ఉత్పత్తులు తయారుచేసి, ఉపాధి పొందొచ్చని ఆయన సూచించారు. దీనికి పైసా పెట్టుబడి అవసరం లేదు. మాకు దాదాపు 57 రకాల వెదురు దొరుకుతుంది. పుట్టినప్పటి నుంచి చనిపోయే వరకు మా జీవితాల్లో వెదురు ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అమ్మ దగ్గర ఇంటికి కావాల్సిన వస్తువులను వెదురుతో తయారు చేయడాన్ని చిన్నప్పుడే నేర్చుకున్నా. అది ఇప్పుడు ఉపయోగపడింది. వెదురుతో అభరణాలు సహా టోపీలు, బుట్టలు, పెట్టెలు వంటి రకరకాల వస్తువులు చేసి వారాంతపు సంతలో అమ్మడం మొదలు పెట్టా. నెమ్మదిగా వీటి గురించి తెలిసి వేరే మార్కెట్ల నుంచి కూడా ఆ దగ్గరకి వచ్చేవారు. అప్పుడే అనిపించింది... చుట్టుపక్కల మహిళలకూ శిక్షణ ఇస్తే వాళ్లూ నాలుగు రూపాయలు సంపాదించుకుంటారు కదా అని. అలా 2011లో 'పోమా బ్యాంబూ ప్రొడక్ట్స్' ప్రారంభించా. రాష్ట్రేతర ప్రాంతాల ఎగ్జిబిషన్లలలో మా ఉత్పత్తులను ప్రదర్శించడంతో అక్కడి నుంచి కూడా అర్డర్లు మొదలయ్యాయి.

నా వ్యాపారం సరే. వందలాది మహిళలకు శిక్షణనిచ్చి ఉపాధినీ కల్పించగలగడం చాలా సంతృప్తినిస్తోంది అంటోంది తేచీ.

**కోర్సులు కూడా..** గతంలో రూపాయి సంపాదన తెలియని అక్కడి మహిళలు తేచీ చేయూతతో నెలకు రూ.10-18వేల వరకు ఆదాయాన్ని పొందుతున్నారు. నేపాల్, కశ్మీరు, ఢిల్లీ, ముంబయి తదితర ప్రాంతాలకు చెందిన 3 వేల మందికిపై తేచీ శిక్షణలో నైపుణ్యాలను పెంచుకున్నారు. హాస్టల్ సౌరనకచంతె 14 రోజుల కోర్సనూ నిర్వహిస్తోంది. 'ప్రభుత్వ సంస్థలకూ ఉత్పత్తులు అందిస్తున్నాం. రూపాయి కూడా పెట్టుబడి పెట్టకుండా ప్రారంభించిన పోమా సంస్థ గతేడాది రూ.50 లక్షలు వార్షిదాయాన్ని దాటడం సంతోషంగా ఉంది. అంటున్న 42 ఏళ్ల తేచీ కథ స్ఫూర్తిదాయకమే కదూ!



# ఎవరి వ్యక్తిగతం వారిది

**ఆఫీసులో అస్తమానూ పనిచేయడం కష్టమే! విరామానికని పక్క వాళ్లతో మాటామంతీ కలుపుతుంటాం. వాటిని సరదా సంగతుల వరకే పరిమితం చేయమంటున్నారు నిపుణులు. ఎంత స్నేహితులైనా వ్యక్తిగత అంశాలను చర్చించొద్దు అంటున్నారు.**



- స్నేహితులన్నాక ఇంట్లో సరదా సంఘటనలు, పిల్లల కబుర్లు షేర్ చేసుకోవడం సహజమే! సందర్భానికి తగ్గట్టుగా ఏదైనా సంఘటన జరిగితే అంతవరకూ పంచుకొని వదిలేయండి. అంతేకానీ దానిపై చర్చలొద్దు. మీ ఇంటి విషయాలు అందరికీ ఆసక్తి కలిగించవు. మీరేమనుకుంటారో అని విన్నా.. తర్వాత మిమ్మల్ని చిన్నచూపు చూసే అవకాశమూ లేకపోలేదు.
- అభిమాన నటులు, నాయకులు, పార్టీలు.. ప్రతి ఒక్కరికీ మామూలే. మీ అభిమానం పక్క వాళ్లకి ఇబ్బంది కాకూడదు కదా! ప్రతి అప్‌డేట్‌ని పంచుకోవడం, వాళ్ల గొప్పతనాన్ని చర్చించడం మీకు ఆనందమే.. తోటివాళ్లకు కాదు.
- . చాలా సంస్థలు ఈ మధ్యే తిరిగి ఉద్యోగులను ఆఫీసులను రప్పిస్తున్నాయి. ఇంట్లో పనిచేసిన వాతావరణం కదా! ఒక్కసారిగా మీరు ఆఫీసుకు రావడం ఇబ్బందిగా తోయొచ్చు. అది అందరి సమస్య కూడా. ఒకట్రెండు సందర్భాల్లో బయటపడటం మామూలే. అయితే దాన్ని కొనసాగించొద్దు. పైవాళ్ల వరకూ వెళితే మీపై ప్రతికూల అభిప్రాయం ఏర్పడగలదు. పైవాళ్ల సూచనలు, మీతో చర్చించిన విషయాలనూ అధికారికంగా ప్రకటించే వరకూ వేరే వాళ్లకు చెప్పొద్దు. ఇలా చేస్తే మీ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారుతుంది.
- షాపింగ్‌దీ మనదీ విడదీయలేని అనుబంధం. ధరలు, బేరాలాడటం, డిస్కౌంట్ల చర్చలకూ ఆఫీసు వేదిక కాకూడదు.
- . ఆరోగ్యం బాలేదా.. కారణం చెప్పి వదిలేయండి. వైద్యసలహా కావాలంటే తప్ప లోతుగా చర్చించొద్దు. మీ భాగస్వామితో అనుబంధమూ మీకే ప్రత్యేకం. మీ అన్యోన్యత వివరాలు, బంధంలో సమస్యల్నీ ఏకరువు పెట్టొద్దు. స్నేహితులని అన్నింటినీ పంచుకుంటాం. నిజమే. ఆఫీసు స్నేహాలకు, సాధారణ వాటికీ తేడా ఉంటుంది. సత్సంబంధాలను నెరిపితే చాలు. ప్రతిదీ పంచుకోవాల్సిన పనిలేదు. ఎవరి వక్తిగతం వారిది ఆ లక్ష్మణరేఖను పాటిస్తేనే.. మీకూ మంచిది, గౌరవప్రదం. ❑

# చక్కని రామపరివారం నగలు





అందాల సీతమ్మ.. చూడచక్కని రామయ్య! వీరి వెంటే సోదరుడు లక్ష్మణుడు, తోడుగా.. రామబంటు హనుమ. ఇదీ రామయ్య పరివారం. వీరంతా మన ఇంటికి వస్తే? అదేనండీ నగల రూపంలో! రామ్ పరివార్ పేరుతో చూడచక్కని హారాలే కాదు.. అందమైన వడ్డాణలు, వంకీలు, ఉంగరాలు, చెవిపోగులు, పాపిటబిళ్లలు కూడా వస్తున్నాయి. ఓసారి మీరూ చూసేయండి..
















**చెలి చిట్కా**



**కొత్త, ఎలక్ట్రానిక్ పరికరాలతో పాటు వచ్చే సిలికాన్‌జెల్ ప్యాకెట్లని వంటింట్లో చాకులూ, కట్టర్లూ, పెట్టే చోట ఉంచితే అవి తేమకు తుప్పు పట్టకుండా పదును కోల్పోకుండా ఉంటాయి.**

# ఆరోగ్య భాగ్యం

# పొలమారడం-2



**డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి**

**లక్షణాలు** : పొలమరింతలో శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముఖం, కళ్ళు ఎర్రగా అవుతాయి. అన్య పదార్థాలు గొంతులో ఇరుక్కోవడం వల్ల బ్రెయిన్‌కి ఆక్సిజన్ అందక పెదవులు, మెడ, వ్రేళ్ళ కొసలికి ఆక్సిజన్ నిల్చిపోయి, నీలిరంగుగా మారి, స్పృహకోల్పోయి, శ్వాస నిల్చిపోయి మరణించవచ్చు. మాట్లాడకలేపోవడం, గుర్‌గుర్‌మని శబ్దం చేయడం, గొంతు పట్టుకొని గింజుకోవడం ఉంటుంది. నిమిషాల్లో ప్రమాదం ముంచుకు వస్తుంది. ఒక్కోసారి డాక్టర్ని పిలిచే వ్యవధి ఉండదు.

**కాంప్లికేషన్స్:** గొంతులో ఇరిటేషన్, కణజాలం డామేజ్ కావడం, ఆస్ఫిక్సియా, డీ హైడ్రేషన్, ఆస్పిరేషన్ న్యూమోనియా, ఛాతీనొప్పి, ఈసోఫేజియల్ స్ట్రిక్చర్, గుండెలో మంట, ఆసిడ్ రిఫ్లెక్స్, ఎక్కిళ్ళు మరణం వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.


**జాగ్రత్తలు-** చికిత్స: ▸పిల్లలకి పదునైన వస్తువులు చిన్నచిన్న వస్తువులు అందుబాటులో ఉంచరాదు. ▸ తినేటప్పుడు మాట్లాడరాదు ఆహారాన్ని నమిలి మ్రింగాలి. నీళ్ళు త్రాగించాలి. ఎందుకంటే తినేటప్పుడు 50 జతల కండరాలు పనిచేస్తాయి. ఇదొక కాంప్లెక్స్ ప్రాసెస్ అని చెప్పవచ్చు.

▸ ఇడ్లీ, పొడి పదార్థాలు, బ్రెడ్ ఇచ్చేటప్పుడు నీళ్లలేదా పాలలో తడిపి పెట్టాలి. పిల్లలకి చాకెలెట్స్, జింక్ ఫుడ్, కాఫీ, పుల్లని పండ్లు పెట్టరాదు.

▸ త్రాగుబోతులు స్పృహలో లేని వ్యక్తికి వాంతులు అవుతుంటే బోర్లా పడుకోబెట్టడడం మంచిది.

▸. కోకాకోలా ట్రిక్, సోడా, బేకింగ్ సోడా, నీరు త్రాగించాలి. ▸ వీపు మీద చరచడం ఒక చేత్తో వీపు మీద చరుస్తూ, రెండవ చేతిని ఛాతీ మీద లేదా క్రింద సపోర్ట్‌గా అదిమి పెట్టాలి. ▸ తలను ఛాతీ మీదకు కొద్దిగా వంచుకునేట్లుచేయాలి. చిన్న పిల్లలయితే తల క్రింది వైపు ఉండేలా పట్టుకొని అరచేతిని కప్పులా మూసి ఉంచి పిల్లల వెన్ను కింద చిన్నగా చరుస్తూ ఉండాలి. ▸ స్పృహలో లేని వ్యక్తిలో రెండు చేతులతో అతడిని పొట్ట వద్ద పట్టుకొని నిలబెట్టడం లేదా కుర్చీలో కూర్చోబెట్టడం చేయాలి. అతడిని వెనుక నుంచీ రెండు చేతులతో బొడ్డు పై భాగాన పొట్టమీద పట్టుకొని 4-5 సార్లు గట్టిగా పై వైపుకు నొక్కాలి.

▸. రోగిని వెల్లకిలా నేల మీద పడుకోబెట్టి మీ కాళ్లను అటుఇటు వేసి మోకాళ్ళ మీద నిలబడి అరచేతుల్తో రోగి బొడ్డు పైభాగాన, పొత్తికడుపు మీద, ఛాతీ వైపుకు 4 సార్లు వెంట వెంటనే నొక్కాలి. ▸ పొలమారిస్తున్న వ్యక్తి తలను కొద్ది లేపి ఒక చేతి బొటన వేలును మధ్య వేలితో అతడి దౌడల మధ్య పట్టుకొని గట్టిగా నొక్కి నోరు తెరుచుకునేటట్లు చేసి మీ రెండవ చేతి చూపుడు వేలుని నోటిలో పోనిచ్చి, గొంతులో పడిన



పదార్థాన్ని బైటికి హుక్‌లాగా వంచి పట్టుకొని లాగాల్సి ఉంటుంది. లేని పక్షంలో వైద్యుని సంప్రదించాల్సి ఉంటుంది. ❑

# భక్తి, ముక్తి, మోక్షదాయకం



ప్రతి ఒక్కరికి భగవంతుడు అంటే అచంచల విశ్వాసం ఉంటుంది. ఇక్కడ ఏ మతం అయినా సరే భగవంతుడు అంటే అదో గురి, నమ్మకం. మనం రోజూ శుచిగా మనసులోనే భగవంతుని ధ్యానించాలి లేకపోతే మననం చేసుకోవాలి. చేసినది కొన్ని నిమిషాలయినా ఆ భక్తి అనేది భగవంతుని చేరుతుంది. ఆయన నీలోని మంచితనం, భక్తిని దూస్తాడేకాని నువ్వు చేసే ఆర్భాటం, ఆడంబరాలు కాదు నువ్వు సౌమ్యంగా, మృదువుగా, సమాధానం ఇవ్వడం అలవర్చుకోవాలి. అనవసర మైనవి చేయకూడదు. కోపం అసలే కూడదు. కొన్ని సందర్భాలలో ఇతరులు చేసేవి మనకు కోపాన్ని తెప్పిస్తూ వుంటాయి. ఇక్కడే నువ్వు సంయమనం అలవర్చుకోవాలి. నువ్వు కూడా వాదనలోకి దిగితే భక్తిపై దృష్టి ఉంచలేవు లేదో ఉబుసుకు పోక చేసుకుంటాం. దీని వల్ల ఫలితం శూన్యం సాధ్యమైనంత వరకు మౌనం అలవర్చుకుని మౌనంగా ఉండాలి. మౌనమే అన్నిటికీ సమాధానం ఇక ముక్తి అనేది మనం చేసిన పాపకార్యాలు ఏవైనా ఉంటే భగవంతునికి మనసులోనే చెప్పుకొని నివృత్తి చేసుకోవాలి పాపం అంటే పూజ చేయకుండా భగవంతుని ధ్యానించకుండా ఉండటం కాదు చేసిన తప్పులకు పశ్చాత్తాపం ఉండాలి. అది భగవంతునికి చెప్పుకుంటే మనసులో ఊరట కలుగుతుంది. మోక్షం అనగా బైటపడటం ఇన్నాళ్లకు నాకు మోక్ష కలిగింది అని చెబుతూ ఉంటాం. అంటే వారు ఎవరి చేరలోనో ఉన్నారని అర్థం అదే భగవంతుని చక్కెరలో ఉంటే తీపి అంతకన్న మోక్షం ఉండదు. మనం చేసే క్రియలు ఉత్తమంగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ఉన్న దాంట్లో సంతృప్తి పడాలి. స్త్రీలను గౌరవభావంతో చూడాలి. కలిసి మెలసి ఉండాలి ఇదే భగవంతునికి ప్రీతిపాత్రం. భక్తి, ముక్తి, మోక్షం అనేవి స్వర్గానికి సోపానాలు వ్యక్తి అధ్మాత్మిక సాధనతో ఇవి సాధించవచ్చు.



- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# బరువు తగ్గించే తమలపాకు



**బరువు తగ్గించే తమలపాకు పెళ్లి, పేరంటం లాంటి సందర్భాలూ సంప్రదాయాల్లో తమలపాకులు ఉండితీరాల్సిందే! విందు భోజనం తర్వాత తాంబూలం సేవించామంటే స్వర్గసౌఖ్యం అనుభూతి కొచ్చినట్టే ఉంటుంది. ఇంతకీ తమల పాకులో ఆరోగ్యాన్ని సంరక్షించే సుగుణాలెన్ని ఉన్నాయో తెలుసా..**

▸. బకెట్ నీళ్లలో ఒక తమల పాకును తుంపి వేసి అరగంట తర్వాత స్నానం చేస్తే దేహానికి మరింత స్వచ్ఛత చేకూరుతుంది. రోజంతా చెమట వాసన రాదు. సాయంత్రం వేళ ఈ ఆకుతో మురిగించిన నీళ్లను చల్లార్చి ముఖం కడుక్కుంటే ఎంతో తేటగా ఉంటుంది.

▸ తమలపాకును నూరి రాయడం ద్వారా చర్మం ఎర్రబారడం, పేలడం, దద్దుర్లు లాంటి సమస్యలను నివారించవచ్చు.

▸ ఇది జిహ్వాకు రుచిని కలిగించడమే కాదు, ఆహారాన్ని తేలిగ్గా జీర్ణం చేస్తుంది. మలబద్ధక సమస్య ఉత్పన్న కాదు.

▸ రెండు తమలపాకులు నూరి మల్తానీ మట్టితో జతచేసి తగినన్ని నీళ్ల కలిపి ఫేస్ ప్యాక్ వేసుకుంటే ముఖానికి నునుపుదనం రావడంతో పాటు ఒంట్లో వేడి తగ్గుతుంది.

▸ఇందులో ఉన్న కాల్షియం ఎముకలు, దంతాలకు మేలు చేస్తే, సి-విటమిన్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రైబోఫ్లేవిన్ నోటిపూత లాంటి సమస్యలు రానివ్వదు.

▸ యాంటీ బ్యాక్టీరియల్ గుణాలున్నందున పుండ్లు, గాయాలు, కాలిన బొబ్బలు, ఫంగల్ ఇన్‌ఫెక్షన్లకు మంచి ఔషధం.▸. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల వల్ల బ్రాంకైటిస్, ఉబ్బసం లాంటి శ్వాసకోశ ఇబ్బందులు అదుపులో ఉంటాయి.

▸ మధుమేహాన్ని నియంత్రిస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. తలనొప్పి, కడుపులో అల్సర్లు, కీళ్లనొప్పులు తగ్గుతాయి. బరువు తగ్గడంలో ఉపయోగపడుతుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అన్నింటినీ మించి తాజాదనాన్ని, ఆహ్లాదాన్ని కలిగిస్తుంది.

▸. ఇంత మేలు చేసే తమలపాకు మెతాదు మించితే క్యాన్సర్ లాంటి మహమ్మారితో సహా అనేక అనారోగ్యాలకు కారణమవుతుంది. ❑

# దీంతో అనారోగ్య సమస్యలు...

**ఎక్కువ సేపు ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికారాలు వాడటం అన్నది పిల్లలు అమ్మానాన్నల నుంచే నేర్చుకుంటారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీనివల్ల శారీరక, మానసిక అనారోగ్యాలు వస్తాయంటున్నారు. దాన్నుంచి వారిని ఎలా తప్పించాలో సూచిస్తున్నారు.**

**అనారోగ్య సమస్యలు...** మొబైల్స్, కంప్యూటర్లు, టివిలతో ఇంటిల్లిపాదీ ఎక్కువ సమయాన్ని గడుపుతున్నారు. తెరని నిరంతరాయంగా, ఏకాగ్రతతో చూడ్డం వల్ల తలనొప్పి, కళ్ల అలసిపోవడం, పొడారి పోవడం, ఎర్రబడి నీరు కారడం వంటివి మొదలవుతాయి. అవే నేత్ర సమస్యలుగా పరిణమిస్తున్నాయి. వీటి వెలుతురు వల్ల నిద్రలేమికి గురవుతున్నారు. వాటి ధ్యాసలో పడి వేళకు తినకపోవడం, లేదా పిజ్జా, బర్గర్ వంటి చిరుతిళ్లకు అలవడటంతో జీవక్రియలు అదుపు తప్పుతున్నాయి. తద్వారా వయోభేదం లేకుండా అధిక బరువు, మధుమేహం వంటి అనారోగ్యాలు వస్తున్నాయి. పెద్ద వారిని అనుసరిస్తూ పిల్లలు కూడా వీటి బారిన పడుతున్నారు.

**జాగ్రత్తలు ..** ఎక్కువ సేపు ఫోన్లు, కంప్యూటర్లు వాడే అమ్మానాన్నను చూసి పిల్లలూ అదే నేర్చుకుంటారు. పిల్లలు ఉన్నత లక్ష్యాలను సాధించాలని మీకుంటే మీరూ వారికి స్ఫూర్తినిచ్చేలా ప్రర్తించాలి. పెద్దవాళ్లు వీలైనంత తక్కువ సమయాన్ని ఫోన్లు/గాడ్జెట్లకు కేటాయిస్తే చిన్నారులు కూడా అలాగే నడుచుకుంటారు. మారిన వృత్తి ఉద్యోగాల పరిస్థితుల వల్ల పరికరాల వినియోగం పెరిగింది. కానీ అది కాలక్షేపం కాదని పిల్లలకు అర్థం అయ్యేలా చెప్పాలి. మిగిలిన పనులకు నియమిత సమయమంటూ నిర్దేశించుకుంటే పిల్లలనూ అదే మార్గంలో నడిపించొచ్చు. మీతోపాటు నడకకో వ్యాయామాలకో తీసుకెళ్లడం, కథలు చెప్పడం, మంచి మంచి పుస్తకాలను చదివి వినిపిస్తూ, ఆడించడం చేయాలి. పిల్లలతో సమయం గడపాలి. అలా వారి దృష్టి మళ్లించగలిగితే అలవాట్లూ మారతాయి.



